
(ఇది ఆండ్రోక్లిస్ అండ్ ది లయన్‌లాటి కథ కాదు)

# సింహావలోకనం

సూరి సత్యవాణి

రూమ్ తాళం పెట్టి మెట్లు దిగుతున్నాడు రఘు. అయిదున్నర అడుగుల పొడుగు, చామనచాయ, బక్కపలచగా వుంటాడు. బూడిదరంగు ఫాంటు, వైట్ షర్టు, కూలింగ్ గ్లాసెస్ —

నెమ్మదిగా మెట్లన్నీ దిగి ఆఖరి మెట్టు మీద ఓ నిమిషం నించున్నాడు. చటుక్కున ఏదో గుర్తొచ్చి చకచకా మెట్లెక్కి రూమ్ తలుపు తీశాడు. అల్మేరాలో తన ఫోటో వెనకాల పెట్టిన మౌతార్గన్ తీశాడు.



రఘు పెదవుల మీద చిరునవ్వు మెదిలింది. కొద్ది క్షణాలలో చచ్చిపోతాడనే వాడికి ముఖం మీద నిలిచి పోయే వెర్రి వెలుగులా వుందా చిరునవ్వు.

ఆ మౌత్ఆర్గన్ని ఇటూ అటూ తిప్పి చూసి, మళ్ళీ యథాస్థానంలో పెట్టేశాడు. రూమ్‌లో ఇటూ అటూ పచార్లు చేస్తూ ఆలోచిస్తున్నాడు. భావుకతకూ, వాస్తవానికి జరిగే సంఘర్షణలా వుందతని ముఖం. దారం తెగిన గాలిపటం ఏదో గాలివాటుకు ఎక్కడికో ఎగిరి, ఎగిరి ఏ చెట్టు కొమ్మలకో తగులుకుని ఆగిపోయిన ప్రయాణంలా వుంది అతని ఆలోచనా స్రవంతి.

చటుక్కున ఆలోచనలు కట్టిపెట్టి, మళ్ళీ రూమ్ తాళం పెట్టి, తొందరగా మెట్లు దిగాడు. గేటు తీసుకుని బైటకు వెడుతుంటే ముత్తైదువ ఎదురొచ్చింది. శుభసూచకం ... అవును - తను వెళ్ళేపని ఖచ్చితంగా జరిగి తీరుతుంది - మళ్ళీ అతని పెదవులపై చిరునవ్వు.

శీతాకాలం ఉదయం తొమ్మిది గంటలు. దట్టంగా అలుముకున్న పొగమంచు నెమ్మదిగా కరిగి సూర్యకిరణాలు కొంచెం స్వేచ్ఛగా భూమి మీదకి రావడానికి అవకాశం ఇస్తోంది.

రోడ్డు మీదకి రావడంతోనే అలవాటైన రిక్షావాళ్ళు "బాబూ - రిక్షా కావాలా" — అన్నారు.

వాళ్ళకి వద్దని నెమ్మదిగా తల ఊపాడు. అతనికి రిక్షాకాని, ఆటోకాని ఎక్కాలని లేదు. నడవాలని వుంది. స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఈ రోడ్లని, బజార్లని కరవు తీరా, కసితీరా చూసుకుంటూ నడిచిపోవాలని వుంది. చేతులు పేంటు జేబుల్లోకి పోనిచ్చి నెమ్మదిగా - అతి నెమ్మదిగా నడక సాగించాడు. అతనికి టైముతో పని లేదు. ఎన్నింటికి ఎప్పటికి చేరినా తను అనుకున్న చోటుకి చేరగలడు. బస్టాపు పక్క నుండి వెడుతున్నాడు. రోజూ ఈపాటికి అందరిలాగే తనూ బస్సు కోసం ఎదురుచూసి, అది రాగానే హైరాన పడిపోయి ఒక్క పాదం మోపడానికి చోటు చూసుకునేవాడు - ఇక తను ఏ బస్సుల కోసం ఎదురుచూడక్కరలేదు.

బస్‌స్టాపు దాటి నడుస్తున్నాడు.

'బాబూ - ధర్మం ...'

— ఒక్క పైసా —

కుంటోడ్ని బాబూ —

చక్రాలు దొర్లించుకుంటూ అడుగుతున్నాడు ముష్టివాడు. రఘు చేతులు జేబులోంచి పది పైసల బిళ్ళ తీసి వేశాయి. వీడికి పుట్టుకతోనే అవిటితనం వచ్చిందా! ఎవరైనా ఎత్తుకొచ్చి కాళ్ళు విరిచేశారో - వాడికేసి రెండు క్షణాలు పరీక్షగా చూశాడు — నడుస్తూనే.

దూసుకుంటూ ప్రక్క నుంచి వెళ్ళిపోయింది బస్సు. ఆటోమేటిక్‌గా రెండడుగులు ప్రక్కకు వేసి తప్పుకున్నాడు.

రెండడుగులు అటువేస్తే?! ... తన పని తొందరగా అయిపోయేదిగా — ఉహూ — అలా కాదు. మృత్యువులో కూడా - అందమైన మృత్యువు కావాలి తనకు. అందరూ ఎప్పుడు వస్తుందో అని భయపడే మృత్యువుని తను మనసారా చూడాలి. కౌగలించుకోవాలి. ఇష్టం ప్రకారం తను చావాలి. చచ్చే ముందు వింత 'థ్రిల్' అనుభవించాలి.

రఘుకి మళ్ళా పెదవుల మీద చిరునవ్వు వచ్చి రానట్లు కదిలింది. హు — తన పిచ్చిగానీ — పుట్టిన మొదలుగా తనిష్టం ఏది జరిగింది?— తను పుట్టాడు. అప్పటికే తనలో రక్తమాంసాలకి బదులు నిరాశ వుండేదేమో — ఎందుకు పుట్టానా అని నిశ్శబ్దంగా వుండిపోయాడు. తనని ఈ ప్రపంచంలోకి పూర్తిగా తీసుకు వచ్చినట్లు నుదుటి మీద కాల్చిన మచ్చ వెక్కిరిస్తూ వుంటుంది.

తను ఏడ్చాడు అప్పుడు — ఘొల్లు ఘొల్లున ఏడ్చాడు. ఏడ్చి, ఏడ్చి ఈ ప్రపంచానికి అలవాటు పడడానికి ప్రయత్నించాడు. అతనికి కొన్ని కోరికలుండేవి. అవేవీ అతని సమీపాల్లో కూడా కనిపించకుండా పోయాయి. అతని మనసులో ప్రప్రథమంగా నిండిన కోరిక 'అమ్మని చూడాలి' అమ్మెలా వుంటుంది?

అతను పుట్టి ఇరవై అయిదు సంవత్సరాలు అవుతున్నా - అతను అమ్మను చూడలేదు. అసలు అమ్మ ఎవరో తెలీదు.

బహుశ అతని తల్లి, అతని తండ్రికి భార్య కాకపోవచ్చు, లేదా అతని తండ్రి తల్లికే తెలియక పోవచ్చు.

అతను ఆ ఇద్దర్నీ ఎరగడు. పుట్టిన మొదలు ఆశ్రమంలో పేషెంట్‌లా పెరిగాడు. అతని మొదటి కోరిక కొంచెం జ్ఞానం తెలియగానే నిజం తెలుసుకుని మనసులోంచి తప్పుకుంది.

కానీ — ఇప్పటికీ 'అమ్మ' అనుకుంటే — రఘు చెంపల్లోకి వల్లని మంట కమ్మేసింది. కంఠనాళం అదిరింది. అతను జేబులోంచి రుమాలు తీసుకునేలోగా అతని కళ్ళు వేసవిలో గంగానదిలా అయిపోయాయి.

ఎంతాశ్చర్యం! — ఎప్పుడూ తను చూడని అమ్మ కోసం ఇంత పెద్దయ్యాక కూడా ఏడుపొస్తోంది.

రోడ్డు మీద ఎవరైనా చూస్తారేమో - గట్టిగా కళ్ళు తుడిచేసుకున్నాడు. తనెంత దూరం వచ్చాడు? —

అదిగో స్టేషన్ — అబ్బా — ఒక మైలు దూరం నడిచాడన్నమాట. కొంచెం అలసటగా అనిపించింది. జేబులో డబ్బులు చూశాడు. పాతిక రూపాయిలున్నాయి

ఫర్వాలేదు. రైల్వేస్టేషన్‌కి ఎదురుగా వున్న హోటల్‌కి వెళ్ళాడు. కారం, ఉప్పు, పులుపు ఏదీ వద్దనకుండా పంపేశాడు కడుపులోకి.

నెమ్మదిగా వక్కపొడి పొట్లం కొని, బైటికినడిచాడు. పేపరు కొనుక్కుని బస్‌స్టాప్‌లోకి వెళ్ళి తిరగేశాడు.

కడుపులో సన్నని మంట. బుట్టలో పెట్టిన పాములా

# సాగరం - సమాజం

కడలి కడుపులో దాగును
బడబానల భాషయే!
పొంగే తరంగములో రేగును
మానవతా ఘోషలే!

సాగరమ్ముతో తుల్యము
సమాజమ్ము అనంతము!
దాని లోతు పాతులు పర
మేష్టి కొక్కనికే తెలియును!
!!కడలి!!

సంతోషనపు పున్నమిలో
జనసాగర ముప్పొంగును!
ఆపత్తుల అమవసనిసి
దీనముగా విలపించును!
!!కడలి!!

రత్నమ్ములు కొన్ని వున్న
మకర తిమింగలములుండు
మంచితనముతో పాటు
కొంచెము చెడు కనిపించును
!!కడలి!!

కడలి లోతు అందనిది
జనుల నాడి అందనిది
సాగరమ్ము లాగానే
సమాజమ్ము గంభీరము
!!కడలి!!

కొంగే సుధాకరరావు

కదలడం మొదలుపెట్టింది. అస్థిమితంగా పేపరు మడిచేసి వచ్చేపోయే జనాన్ని, బస్సుల్నీ చూస్తున్నాడు.

వీళ్ళెంత హాయిగా వున్నారు? — వీళ్ళకి ఏ బాధలూ లేవా?! — అతనికి 'తను' గుర్తొచ్చాడు. ఆలోచనలు మళ్ళా పరుగులు తీశాయి.

చదువుకునే రోజుల్లో అందరిలాగే ప్రోగ్రెస్ కార్డ్ మీద నాన్న సంతకం పెట్టాలనీ, మార్కులు తక్కువ వస్తే నాన్న తిట్టాలనీ అనిపించేది. తను పరీక్షలు పాసై బి.ఎ. పూర్తిచేసిన తర్వాత - అన్నయ్య పాసైనందుకు స్వీట్సు కావాలని అల్లరిచేసే చెల్లాయి వుంటే బాగుండుననిపించింది — అతనికి ఉద్యోగం దొరికి మొదటిసారి జీతం అందుకోగానే ముద్దుగా తమ్ముడికి లాగూ, చొక్కా కుట్టించాలనిపించింది - లేని బంధాల్ని ఊహించుకుని అవి లేనందుకు నిజ జీవితంలో బాధపడేవాడు రఘు.

రఘు తన ఘన విజయాలన్నీ ఆశ్రమంలో తేనీటి విందుతో పూర్తిచేసుకున్నాడు. ఉద్యోగం వచ్చిన తర్వాత తమ ఆశ్రమంలో పెరిగిన పిల్లవాడు వృద్ధిలోకి వచ్చాడని సంతోషిస్తూ తనకు వీడ్కోలు చెప్పారు.

అప్పుడు నిజంగానే తను సంతోషించాడు. తను స్వేచ్ఛా జీవి. తనకు కావలసినవి తను అరిచేతిలో సృష్టించుకోవచ్చుననుకున్నాడు. ఆ తర్వాత తనకి నచ్చిన రూమ్ తీసుకున్నాడు. నెలకొకటి చొప్పున తనకి నచ్చిన సామాన్లన్నీ కొనుక్కున్నాడు. తన గదిని చూసి అందరూ ఈర్ష్యపడేవారు.

''నీకేమోయ్ - ఒంటరివాడివీ — ఎన్నైనా కొంటావ్ — ''అన్నప్పుడు గురిచూసి వదిలిన బాణం తగిలినట్లు గిలగిల్లాడేది రఘు మనసు.

రఘు జీవితలో మొదటిసారిగా కలిగిన ఆఖరి కోరికను కూడా విధి కర్కశంగా నమిలి మింగేసింది. తనకు నచ్చి, ముఖ్యంగా తను నచ్చి తనకు దగ్గరైన ఒకే ఒక వ్యక్తి లలిత. లలిత చాలా హుందాగా వుంటుంది. తనంటే చాలా ఇష్టపడుతుంది. తనతోబాటే ఆఫీసులో పని చేస్తోంది. రఘుకి ఎంతో నచ్చింది లలిత. తనింత వరకు పొందిన దుఃఖాన్ని, నిరాశని, నిస్పృహని మింగేసి అందమైన ఆనందాన్ని పొందాలని పరుగులు పెట్టింది రఘు మనసు.

కానీ తను మింగేసిన ఈ దుఃఖం కడుపులో నిప్పుల కొలిమిలా మారి తనని సుఖపడనివ్వదని కొద్ది కాలం [illegible]మే తెలుసుకున్నాడు. ఆ కొలిమికి సమిధగా లలితను మాడ్చడం ఇష్టంలేక సున్నితంగా లలితతో తనకు కాన్సర్ వున్న విషయం చెప్పి దూరంగా వుంచేశాడు.

లలిత — రేపు ఏమనుకుంటుంది? పిరికివాడను కొంటుందా? బలహీనుడనుకుంటుందా? తన మీద ప్రేమే ఇలా చేయించింది అనుకుంటుందా ...

నిశ్శబ్దంగా నిట్టూర్చాడు రఘు.

బస్సు వచ్చేసింది. ఒక్కొక్కళ్ళే ఎక్కుతున్నారు.


రఘు ఎక్కాడు. ఆశ్చర్యం - సీటు దొరికింది. మెత్తగా, చల్లగా జారిపోతున్న బస్సులోంచి బైట నగరాన్ని చూస్తున్నాడు. ఒక్కొక్క బస్‌స్టాపు వెనక్కి వెళ్ళిన కొలదీ, తన గమ్యం దగ్గరవుతోంది. తను దిగాల్సిన స్టేజి వచ్చింది.

''మదీనా బిల్డింగ్స్'' — కండక్టర్ కేకలేశాడు.

రోడ్డు క్రాస్ చేసి ఎదురుగా వున్న రోడ్డులో జూ పార్కుకి వెళ్ళే బస్ స్టాప్‌లో నుంచున్నాడు.

''పల్లీలు - పల్లీలు'' అమ్ముతున్నాడొకడు. పిల్చాడు రఘు. పల్లీలు తింటూ బస్సుకోసం చూస్తున్నాడు. పదిహేను నిమిషాల తర్వాత బస్సు వచ్చింది. రఘుకి మళ్ళా సీటు దొరికింది. కూర్చున్నాడు. ఎవరెవరో టిఫిన్ క్యారియర్లతో, పిల్లలతో, కెమెరాలు భుజాన వేసుకుని ఎక్కారు.

రఘు ఈ రోజే మనిషిని చూస్తున్నట్లు ప్రతివాళ్ళనీ చూడడం మొదలుపెట్టాడు. చల్లగాలికి, అలసట మీద




సన్నగా కుసుకు పట్టింది. అందరూ దిగుతున్న అలజడికి మెలకువ వచ్చింది. కడుపులో మంట విపరీతంగా వుంది. బస్సు దిగగానే కూల్ డ్రింక్ కోసం చూశాడు. అక్కడ లేవు. నెమ్మదిగా టిక్కెట్టు తీసుకుని లోపలికి వెళ్ళాడు.


ఓ పక్కగా చిన్నపిల్లలంతా ఆడుకుంటున్నారు. రఘు నెమ్మదిగా పార్కుని చూడడం మొదలు పెట్టాడు. ఒక్కొక్కటే వివరంగా, తృప్తిగా చూస్తున్నాడు. అన్నీ చూశాడు. కడుపులో మంట పేగుల్ని మెలేస్తోంది. భరించరాని బాధ ఎక్కువవుతోంది. పార్కంతా చూసి సాయంకాలం నాలుగు గంటలవుతుంటే తన గమ్యస్థానం చేరుకున్నాడు. అటు చూశాడు. తన్మయత్వంలో వుండిపోయాడు.

చుట్టూరా కందకం. మధ్యలో కల్పించిన దీవి. చెట్టు గుహ, నీటి దగ్గర హుందాగా కూర్చున్నాడు మృగరాజు. ప్రక్కనే రాజుగారి సింహాసనం ప్రక్కన కూర్చున్న మహారాణిలా సివంగి తీరిగ్గా కూర్చుంది.

రఘు ఎదురుగా వున్న సిమెంట్ బెంచీ మీద కూర్చుని పరీక్షగా చూస్తున్నాడు. సింహంలో జంతు లక్షణాలు కన్పించలేదతనికి. చూడగా చూడగా అది అతనికి చాలా దగ్గరగా ఆత్మీయంగా కన్పించింది. ఎవరో చిన్న పిల్లలు తెలియక రాయి విసిరారు. అది సింహం జూలికి తగిలి పడిపోయింది. పర్వతాన్ని తాకిన పరమాణువుని చూసినట్లు చూసింది. ఠీవిగా — 'నేను కాదు బోనులో వున్నది మీరే' అన్నట్లుగా విశ్రాంతిగా కూర్చుంది.

రఘు మనసు ఊగిసలాడుతోంది. తన కోసం ఎవరూ లేరు. తను వున్నా, లేకపోయినా బాధపడడానికి ఎవరూ లేరు. తన వల్ల బాధపడి కుమిలిపోయేవాళ్ళు అసలే లేరు. తనకా — సుఖం లేదు — శాంతి లేదు. బ్రతకాలని ఆశ లేదు. తను కోరుకున్న మృత్యువును పొందాలని ఆశ మాత్రం వుంది.

రఘుకి అకస్మాత్తుగా ఒంటరితనం, దుఃఖం, బాధ కలిగాయి. జేబులోంచి రుమాలు తీసుకున్నాడు. మోకాళ్ళ మీద ముఖం ఆన్చి, కరవుతీరా ఏడిచాడు. తనకు ఎన్నోసార్లు ఏడుపొచ్చి ఆపుకున్న సంఘటనలన్నీ తలుచుకుని ఏడ్చాడు. తనకి తెలిసిన మిత్రులని తలుచుకుని ఏడ్చాడు. తనని పెంచి పెద్దచేసిన ఆశ్రమాన్ని తల్చుకు ఏడ్చాడు. తన కోసం తను విపరీతంగా ఏడ్చాడు. తన శవం మీదపడి తనే ఏడ్చినట్లు ఏడిచాడు. తనని తనే ఓదార్చుకున్నాడు. ఇరవై అయిదేళ్ళ జీవితానికి సరిపడ ఏడుపు ఇరవై అయిదు నిమిషాల పాటు ఏడిచాడు. నెమ్మదిగా కళ్ళు తుడుచుకుని లేచాడు. కళ్ళు మంటలుగా అన్పించాయి. కందకానికి దగ్గరగా వెళ్ళి.



"గౌతమి గ్రంథాలయాన్ని అది దాని యథాస్థానంలో వుండగా తెలుగు యూనివర్సిటీలో కలిపేస్తారనే ప్రతి పాదన ఒకటి వినిపిస్తున్నది" అని మీరు 16-10-1987 తేదీ ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికలో "గౌతమి గ్రంథాలయం (!?)" అని సంపాదకీయం వ్రాస్తూ వ్రాశారు. ఈ "వినిపిస్తున్న" దానిని ఆధారంగా తీసుకుని "అప్పుడు గౌతమి గ్రంథాలయం ఆంధ్ర ప్రజల సొత్తు గాకుండా తెలుగు యూనివర్సిటీ వారి సొత్తు అవుతుంది. తెలుగు విశ్వవిద్యాలయం దీనిని కలుపుకున్నప్పుడు అది ప్రజల సొత్తు గాకుండాపోయే ప్రమాదం వున్నది" అని హెచ్చరించారు కూడా.

తెలుగు విశ్వ విద్యాలయం కులపతులు ఆచార్య తూమాటి దోణప్పగారు, రాజమండ్రి తెలుగు విశ్వ విద్యాలయం ప్రాంగణంలో సాహిత్య పీఠానికి ప్రారంభోత్సవం చేస్తూ సెప్టెంబర్ 18వ తేదీన కంఠోక్తిగా "తెలుగు విశ్వవిద్యాలయంలో గౌతమీ గ్రంథాలయాన్ని విలీనం చేసే ప్రశ్నే లేదు" అని, తరువాత ముమ్మారు "లేదు, లేదు, లేదు" అని వొక్కి చెప్పిన విషయమూ, ఈ వార్తను స్థానిక దినపత్రికలు, ఇతర పత్రికలు ప్రముఖంగా ప్రకటించిన సంగతీ— ఈ ప్రాంగణంలోని సాహిత్య పీఠం అధ్యక్షుడిగా మీకు నేను జ్ఞాపకం చేస్తున్నాను. ఈ సందర్భంలోనే కులపతులు, తెలుగు విశ్వవిద్యాలయంవారు, గౌతమీ గ్రంథాలయానికి అక్కడ వున్న గ్రంథ సంపదను భద్రంగా వుంచ డానికి వీలు కలిగించే పద్ధతుల్ని ప్రవేశపెట్టడానికి కొంత ధనాన్ని ఇవ్వడాన్ని గురించి, గ్రంథాలయంవారు దానిని ఎలా వినియోగించుకున్నారో మొదలైన వివరాలు కూడా చెప్పారు. గౌతమీ గ్రంథాలయం వైశిష్ట్యాన్ని గురించి, దాని ప్రాచీనత్వాన్ని గురించి వ్రాస్తూ మీరు "గ్రంథాలయాల్లో గౌతమి గ్రంథాలయం నదులలో గౌతమి

## గౌతమి గ్రంథాలయం (?)

అభిప్రాయ వేదిక

లాంటిది" అని చక్కగా ఉపమించారు. గ్రంథాలయం చరిత్రను కూడా వివరించారు. ఈ చరిత్ర ఈ తరం తెలుగువారికి తప్పక తెలియవలసిందే. ఈ ఊళ్ళోనే పుట్టి పెరిగి చదువుకుని ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాలలో వుంటూ వచ్చినా కడచిన యాభై ఏళ్ళ నుంచి ఈ గ్రంథాలయాన్ని ఉపయోగించుకుంటూ, దాని వికాస పరిణామాల్ని పరిశీలిస్తూ వుండి చివరికి ఉద్యోగరీత్యా ఈ ఊరే వచ్చిన నేను- నేనే కాదు పండిత పరిశోధకులందరూ గ్రంథాలయ వైశిష్ట్యాన్ని గురించి మీరన్న మాటలతో ఏకీభవించక తప్పదు. "ప్రయివేటు యాజమాన్యం" నుంచి గ్రంథాలయాన్ని ప్రభుత్వం వారు స్వీకరించిన తరువాత- "ప్రభుత్వ గ్రంథాలయంగా మారిన పిదప"- గణనీయమైన అభివృద్ధి జరిగిందని మీరు వ్రాసినదానితో అందరూ ఏకీభవిస్తారు.

అయితే, తెలుగు విశ్వ విద్యాలయం కులపతులు ప్రారంభోత్సవం నాడు మాట్లాడిన దానిలో ఎక్కడా, ఈ "ప్రజల సొత్తు" ప్రజలు నష్టపోయే రీతిగా తెలుగు విశ్వవిద్యాలయంవారికి "ధారాదత్తం" అయినట్లుగాని, అయ్యేటట్లు గాని అర్థం వచ్చే మాటలే లేవే! మీకు "వినిపిస్తున్న" మాటల కిచ్చిన విలువ, విశ్వవిద్యాలయం కులపతులు సభాముఖంగా చెప్పిన మాటలకు ఇవ్వక పోవడం న్యాయం కాదని విజ్ఞప్తి. తెలుగు విశ్వవిద్యాలయాన్ని కూడా తెలుగు ప్రజల సొత్తుగానే పరిగణించ వలసిందిగా మనవి.

—కొత్తపల్లి వీరభద్రరావు,
అధ్యక్షుడు, సాహిత్య పీఠం,
తెలుగు విశ్వవిద్యాలయం,
రాజమండ్రి

సిమెంట్ గోడ మీద రెండు చేతులూ ఆన్చాడు. మృత్యు లోయలోకి ఒకసారి చూశాడు. చుట్టూ కలయ చూశాడు. అంతా దూరంగా టిఫిన్లు తింటున్నారు. ఎవరి గొడవలలో వారున్నారు. కాపలామనిషి కందకానికి చాలా దూరంగా చెట్టు క్రింద కూర్చున్నాడు. రఘు కళ్ళు అప్రయత్నంగా సింహంకేసి చూశాయి. అతని గుండె ఇప్పుడు చాలా తేలికగా వుంది. ఆత్మబంధువుని చూసినట్లు సింహం కేసి చూసి చిరునవ్వు నవ్వాడు. ఆ రోజు ప్రొద్దుటి నించీ నవ్వే నవ్వు అది. కొద్ది క్షణాలలో వచ్చిపోయేవాడి ముఖం మీద విరిసిపోయే వెర్రి వెలుగు లాంటి చిరునవ్వు. ఇంకొంచెం పెద్దగా నవ్వాడు. భూమి లోంచి లేచి, నడిచి వచ్చిన శవంలా కొంచెం ఊగాడు. మరుక్షణం కందకంలోకి దూకేశాడు.

చుట్టూ జనం అరిచేస్తూ దగ్గరగా వచ్చారు. పొర పాటున పడ్డాడనుకున్నారు. రఘు లేచాడు కందకం లోంచి సింహం వైపుకి పైకి ఎక్కాడు.

రఘు అద్భుతమైన థ్రిల్‌తో ముందుకొక అడుగు వేశాడు. అప్పటికి అర్థమైంది అందరికీ అతని ఉద్దేశం.

ఈ గందరగోళానికి గమనించింది — ఎదురుగా వున్న కమ్మని భోజనాన్ని సింహం. లేచింది నెమ్మదిగా. భార్యకి సహాయంగా సింహం కూడా కదిలింది.

రఘు కాళ్ళు వణికిపోయాయి. కనురెప్పలు ఆడడం లేదు. నోరు తెరిచి చిన్నగా గర్జిస్తూ నాలుగడుగులు గంభీరంగా వేసింది సింహం.

రఘు వెంపర్లిని మెత్తని కత్తులు తాకినట్లయింది.

ముందుగా కోరుకున్న ప్రకారం గుర్తుంచుకుని ఆ ప్రయాసమీద "భగవాన్" అనగలిగాడు.

ఆ దురదృష్ట జీవికి మొదటిసారిగా తీరిన ఆఖరి కోరిక అది.

